

# బొగ్గుట్టపై గులాబీ జెండా ఎగరాలి

- అభివృద్ధిలో అన్నింటా ముందుంచా
- మరోసారి ప్రజాసేవ కోసం దీవించండి
- ఇల్లెందు నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్

కారేపల్లి, నవంబర్ 4: ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఇల్లెందు గడ్డపై బీఆర్‌ఎస్ జెండాను ఎగురవేయాలని ఇల్లెందు నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ ఓటర్లకు పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా కామేపల్లి మండలంలోని కొత్తలింగాల, గోవింద్రాల, గరిడేపల్లి, బర్లగూడెం, పొన్నెకల్ గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గడిచిన నాలుగున్నరేళ్లలో మీఅందరి ఆదరాభిమానాలు, సీఎం కేసీఆర్ ఆశీర్వాదంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుంచానని గుర్తుకు చేశారు. ఈ ఎన్నికల్లో మరోసారి దీవించి అసెంబ్లీకి పంపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలు ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూసిన ఇల్లెందు బస్ డిపోను నా హయాంలో తీసుకువచ్చానన్నారు. అంతేకాకుండా ఒకప్పుడు మారుమూల ప్రాంతాలకు వెళ్లాలంటే సరైన రోడ్లు ఉండేవి కావని బీఆర్‌ఎస్ పాలనలో ప్రతీ గ్రామానికి రోడ్లు వేయటం జరిగిందన్నారు. ప్రతీ గ్రామం సీసీ రోడ్లతో అద్దంలా మెరిసిపోతూన్నాయన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అమలవుతాయని ఎన్నికల్లప్పుడు వచ్చి పోయే రాజకీయ పార్టీలను నమ్మవద్దన్నారు. గిరిజనులకు ఎంతో మేలు చేసిన సీఎం కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ సునీత, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దనియాకుల హన్మంతరావు, నాయకులు ఆంతోటి అచ్చుయ్య, బొడ్డు కాంతమ్మ, రాయల వెంకటేశ్వర్లు, ఎడ్లపల్లి శేషగిరి, బానోత్ రవి, బోడే పూజి వీరప్రతాప్, వడియాల కృష్ణారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, గుగులోత్ సునీత, మూడు రాధ, జాటోత్ జాయిలూసీ, మల్లెంపాటి నర్సింహరావు, కృష్ణప్రసాద్ నాయక్, కొమ్మినేని శ్రీనివాసరావు, చల్లా హరి, రామోజీనాయక్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.





మహిళలతో కలిసి నృత్యం చేస్తున్న హరిప్రియానాయక్, ప్రచారంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు

## నేడు మండలంలో హరిప్రియ ప్రచారం



టేకులపల్లి, నవంబర్ 4: ఇల్లెందు బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ మండలంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని బీఆర్‌ఎస్ నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలుత మండలంలోని రోళ్లపాడు గ్రామంలో ఉదయం 7.30 గంటలకు ప్రచారం ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అక్కడి నుంచి తొమ్మిదోమైలుతండా, బేతంపూడి, గోలీయతండా, తడికలపూడి, కోక్యతండా, కొత్తతండా, రాంపురం గ్రామాల్లో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తారన్నారు. మండల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రచారంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పోలింగ్‌కేంద్రాన్ని సందర్శించిన ఎంపీడీవో



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో బాలరాజు, సెక్టర్ అధికారి

ఇల్లెందు రూరల్, నవంబర్ 4: త్వరలో జరుగనున్న ఎన్నికల సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో బాలరాజు శనివారం సందర్శించారు. మండలంలోని కొమ్ముగూడెం, నాయకులగూడెం గ్రామాల్లోని గిరిజన ఆశ్రమ బాలికల హైస్కూల్, ప్రైమరీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. తాగునీరు, కుర్చీలు ఏర్పాట్లపై అధికారులు మాట్లాడామన్నారు. ర్యాంపు బాగు చేయించాలని ఆదేశించామన్నారు. కార్యక్రమంలో సెక్టర్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందులో రెండోవ రోజు రెండు నామినేషన్లు

ఇల్లెందు, నవంబర్ 4: ఇల్లెందు అసెంబ్లీ నియోజకవర్గం కార్యాలయంలో రెండో రోజు కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు నాయకులు శనివారం నామినేషన్ దాఖలు చేశారు. టేకులపల్లి మండలం, కోయగూడెం గ్రామానికి చెందిన కోరం కనకయ్య, టేకులపల్లి మండలం, తావుర్యాతండాకు చెందిన భూక్యా మంగిలాల్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి జే కాశయ్యకు అందజేశారు. స్వతంత్ర అభ్యర్థి పోలబోయిన రవితో కలిపి ఇప్పటి వరకు ముగ్గురు నామినేషన్‌లు దాఖలు చేశారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి: నోడల్ అధికారి


ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న నోడల్ అధికారి ఇమ్మానుయేలు

ఇల్లెందు రూరల్, నవంబర్ 4: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని నియోజకవర్గ నోడల్ అధికారి ఇమ్మానుయేలు అన్నారు. శనివారం మండలంలోని తిలక్‌నగర్, విజయలక్ష్మీనగర్, నాగులపల్లి, నాయకులపల్లి గ్రామాల్లో ఓటర్లను చైతన్యవంతం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు అనేది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. రాగద్వేషాలకు అతీతంగా ఓటును వినియోగించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. నిష్పక్షపాతంగా, కులమతాలకతీతంగా ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకుని మంచి నాయకులను ఎన్నుకునేందుకు ఓటు హక్కు అనేది సదావకాశం లాంటిదన్నారు. ఈ నెల 30న జరిగే ఓటింగ్‌కు ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలరాజు, ఎంపీవో చిరంజీవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

**నిష్పక్షపాతంగా ఓటు వేయాలి: ఏపీఎం**

ఇల్లెందు రూరల్, నవంబర్ 4: ప్రజలు నిష్పక్షపాతంగా ఓటు వేయాలని ఏపీఎం దుర్గారావు అన్నారు. శనివారం మండలంలోని మామిడిగూడెం, అందుగులబోడు గ్రామాల్లో 'స్వీప్' ఆధ్వర్యంలో ఓటుపై ప్రజలకు అవగాహన కల్పించారు. శ్రీవిద్య గ్రామ సంఘంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు, పాట ధనాల చెల్లింపు, వారికి అందించే సేవలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పూర్తిస్థాయిలో విధిగా ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. బంధుప్రీతి, డబ్బు, మద్యం తదితర వాటికి దూరంగా ఉంటూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటును నిష్పక్షపాతంగా వినియోగించుకుని మంచి నాయకులను ఎన్నుకోవాలన్నారు. సమావేశంలో సీసీ కొమ్మాలు, సీఈవో ప్రగతి, వీవోఏ కృష్ణ, గ్రామ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, గ్రామస్తులు, యువకులు, సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# ఇల్లెందు గడ్డ.. అభివృద్ధికి అడ్డా..







ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తున్న హరిప్రియ, కరపత్రాలు పంచుతూ ఓటు అభ్యర్థిస్తున్న హరిప్రియ; బయ్యారంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియ

- కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి
- ఎన్నికల ప్రచారంలో జన నీరాజనం
- నియోజకవర్గంలో హరిప్రియానాయక్ విస్తృత పర్యటన

ఇల్లెందు, నవంబర్ 4: ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగులో అడుగేసి ఆయన సహాయ, సహకారాలతో నియోజకవర్గానికి రూ.3002.19 కోట్లు తీసుకొచ్చి అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడప గడపకు అందించారు. సీసీ రోడ్డు లేని గ్రామం లేదు, సంక్షేమం అందని ఊరూ లేదు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ఈ ప్రాంతంపై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతో అనేక సమస్యలు పరిష్కారమయ్యాయి. మనిషి చనిపోతే దహన సంస్కారాలు చేయడానికి చోటులేక గ్రామ సమీపంలోని గుట్టల వద్దకు తీసుకెళ్లాల్సిన దయనీయ దుస్థితి. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచించి ప్రతి గ్రామపంచాయతీలో వైకుంఠధామం నిర్మించి ఆత్మగౌరవాన్ని నిలబెట్టారు. గ్రామాల్లో వేసిన సీసీ రోడ్లతో ప్రజల ఇబ్బందులు తొలగిపోయాయి. పట్టణాలు రాష్ట్ర స్థాయిలో అవార్డులు తీసుకుంటున్నాయి, ఇప్పుడు ఇల్లెందు గడ్డ.. అభివృద్ధికి అడ్డాగా మారింది.. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన హరిప్రియకు రెండోసారి పట్టం కట్టాలని ఇల్లెందు ప్రజలు ఉన్నారు.

**10 రోజుల్లో 60గ్రామాల్లో ప్రచారం**

ఇల్లెందు నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ గత 10రోజులుగా 60గ్రామాల్లో ప్రచారం చేస్తూ దూసుకుపోతున్నారు. నియోజకవర్గంలోని గత నెల 25న, బయ్యారం, 26న గార్ల, 27న కామేపల్లి, 28న టేకులపల్లి, 29న ఇల్లెందు మండలాల్లో, 30న ఇల్లెందు టౌన్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ నెల 2వ, తేదిన బయ్యారం, 3న గార్ల, 4న కామేపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు ఎమ్మెల్యేకు నీరాజనాలు పలుకుతున్నారు.

**అభివృద్ధిని చూసి ఆదరించండి.. ఎమ్మెల్యే హరిప్రియ**

నియోజకవర్గంలోని నాటి పల్లెలు ఎట్లుండే..నేడు ఎట్లున్నయ్..నాడు సంక్షేమం అంటే అడవి కాచిన వెన్నెల. కానీ నేడు సంక్షేమం ఎలా ఉందో మీ అందరి తెలిసే ఉంటుంది. 60 ఏళ్ల కలగా మిగిలిన ఇల్లెందు బస్ డిపోను ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో సాధించి ప్రారంభించుకున్నాం. నాడు, నేడున్న పరిస్థితులను బేరీజు వేసుకొని ఈ ఎన్నికల్లో అండగా ఉండాలని హరిప్రియ ప్రచార సభల్లో ఓటర్లను కోరుతున్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, 24గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్, సకాలంలో ఎరువులు, పురుగు మందులు, పండి న పంటలను ప్రభుత్వమే కొనుగోలు లాంటి అనేక కార్యక్రమాలను చేపట్టామని, మిషన్ కాకతీయ ద్వారా సాగునీ రు, మిషన్ భగీరధ ద్వారా తాగునీరు అందించామన్నారు. సంక్షేమంలో ఒక వైపు రైతులు, బడుగు, బలహీన, మైనార్టీ తదితర 1,77,345 మందికి రూ.1,187.79 కోట్ల ఆర్థిక లబ్ధి చేకూరింది. నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు రూ.1814.30 కోట్లు కేటాయించి సీసీ, బీటి రోడ్లు, చెక్‌డ్యాంలు, బ్రిడ్జి, ప్రభుత్వ భవనాలు నిర్మించుకున్నాం. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా సాగునీటితో సస్యశ్యామలం కా నుందన్నారు. ఇంకా మిగిలిన పనులను రాను న్న కాలంలో పూర్తి చేస్తానని హామీ ఇస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని అందించిన బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని, నన్ను ఆదరించాలని కోరుతున్నారు.